జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శనివారం 4, జనవరి 2025 పేజీలు 11

## కలెక్టరేట్ లో సావిత్రిబాయి పూలే జయంతి



5లో..

# సబ్ స్టేషన్ శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



వరంగల్ సిటీ, జనవరి 3(ప్రజాజ్యోతి):
జిల్లాలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామంలో సబ్ స్టేషన్ శంఖు స్థాపనకు స్థలం మరియు మీటింగ్ ఏర్పాట్ల పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 5 ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరియు జిల్లా మంత్రులు మొగిలిచెర్ల గ్రామంలో సబ్ స్టేషన్ శంఖుస్థాపన కార్యక్రమానికి హాజరుకానున్న సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్ ను, ఎన్పీడీసీఎల్ ఎస్సీ మధుసూదన్ ను ఆదేశించారు. ఇట్టి ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడి ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పనులు పురమాయించినట్లు జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్శనలో ఎన్పీడీఎస్ ఎస్సి మధుసూదన్, డిఈలు, ఏఈలు మరియు సంబంధిత అధికారులు ఉన్నారు.

## ఫిల్టర్ బెడ్ మరమ్మత్తు పనులను త్వరగా ప్రారంభించండి

– నగర మేయర్ గుండు సుధారాణి

– ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్....

వరంగల్ సిటీ, జనవరి 3(ప్రజాజ్యోతి):
ఫిల్టర్ బెడ్ మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దేశాయిపేటలో బల్దియా నిర్వహిస్తున్న ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను శుక్రవారం మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి శుద్దీకరణ తీరును నీటి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ లో కలియ తిరిగిన మేయర్ నీరు శుభ్రం చేసే క్రమాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్ లో మరమ్మత్తు పనులు చేపట్టుటకు గాను చేపట్టాల్సి ఉందని, కోటి రూపాయలు మంజూరు చేసిన టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి వెంటనే పనులను ప్రారంభించాలని, వేసవి మొదలుకాక ముందు పనులను పూర్తి చేసి నగర ప్రజలకు స్వచ్ఛమైన నిరందించాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ శ్రీనివాస్, డి ఈ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.




## రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలి...

జనగామ జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి

బచ్చన్నపేట, జనవరి 03 (ప్రజాజ్యోతి): జనగామ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలని, ప్రభుత్వ నిధులు దుర్వినియోగ కాకుండా చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి సూచించారు. శుక్రవారం మండలంలోని ఆలీంపూర్లో గ్రామ పంచాయతీ రికార్డులను ఆమె పరిశీలించారు.

10లో..



# మహిళా ఉపాధ్యాయ దినోత్సవం హర్షణీయం

**ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంపిడిఓ పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ మహిళలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగడానికి గాను ఎన్నో అవమానాలు అవహేళనలు ఎదుర్కొని జీవితాన్ని త్యాగం చేశారని మహిళల కోసం విద్యాలయాలు ఏర్పాటు చేయడంలో విశేష కృషి చేశారని వారి బాటలో పయనించి మహిళా ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మహిళా ప్రజా ఉపాధ్యాయులు



యస్ రమాదేవి, శీలా, కళ్యాణి, మమత, స్వాతి, అరుణాదేవిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపిఓ ఇందిర, ఉపాధ్యాయులు బిక్షపతి, రాణా, పంచాయతీ కార్యదర్శులు, ఈజియస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఛలో మానుకోట
## ఆత్మగౌరవం ,సంకేమం, కోసంపోరాటం

**హసన్ పర్తి,జనవరి-03(ప్రజాజ్యోతి):** ఈ నెల 19న మానుకోటలో జరిగబోయే ఉద్యమ కారుల ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ చిలువేరు రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అడ్డుపడిన సీమాంధ్ర నాయకులను మనుకోటకు రాకుండా ఏవిదంగా అడ్డుకుని ఉద్యమకారులు ఐక్యంగా ఉన్నారో అలాగే మన ఆత్మగౌరవం ,సంక్షేమం, కోసం ఉద్యమకారులందరు ఐక్యంగా రాజకీయ పార్టీలకు అతీతంగా మరో జేఏసీ లాగా ఏర్పడి జాతరాలగా మానుకోట రాళ్లను ముద్దాడి రావాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారులకు ఉద్యమాలు కొత్తేమీ కాదు అని,రైలు రొకోలు,మిలియన్ మార్చ్,చలో అసెంబ్లీ సాగరహారం,వంట వార్పులు చేసినోళ్లం అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన 250 గజాల స్థలం, జార్కండ్ తరహాలో పెన్షన్ సౌకర్యం 25000/, ఉద్యమ కారుల కు ఉద్యమ బంధు. గుర్తింపు కార్డులు,10వెల కోట్లతో సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గత పది సంవత్సరాలుగా తెలంగా ణ ఉద్యమకారుల ను పట్టించుకున్న నాధుడే లేడని ప్రభుత్వం ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు భాషబోయిన రవీందర్ యాదవ్ ,మండల అధ్యక్షులు బుర్ర రవీందర్ గౌడ్, ప్రధానకార్యదర్శి సొరం నాగరాజు,ఉపాధ్యక్షులు తోడేటి బాబు. జిల్లా నాయకులు పోతరాజు ప్రభాకర్,దికొండ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




## పూలే స్ఫూర్తితో...

**– సంగెం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళీర్పించిన బిసి నాయకులు**

**సంగెం,(ప్రజాజ్యోతి):** ఆధునిక భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సామాజిక సంఘసంస్కర్త,మహిళ అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి,కుల వివక్షపిత్ర స్వామిక పీడలపై పోరాడిన వీరనారి సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని,జ్యోతిరావు పూలే సామాజిక సంఘసంస్కర్త మండల కార్యదర్శి కోడూరి వెంకట్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే సామాజిక సంఘసంస్కర్త మండల కార్యదర్శి కోడూరు వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బీసీ,ఎస్టి యువ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలు వేశారు.ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ..మహిళా విద్యకు అద్యురాలుగా నిలిచి,సమానత్వానికి పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించడం అభినందనీయమన్నారు.భారత సమాజంలో చరిత్రత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని పేర్కొన్నారు.లింగ



వివక్ష,కుల అసమాన తలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే ఆమె సతీమణి సావిత్రిబాయి పూలే చేసిన సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లేపు శ్యాంసుందర్,సంగెం మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్,ఏఐసిసి ఎన్రోలు సభ్యులు కదారి శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఆగపాటి రాజు,అవినాష్ నాయక్,పులి సాంబయ్య,రవి, రామకృష్ణ,ముప్పు నాగేష్,తో పాటు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ పార్టీ బూత్ కమిటీ ఎన్నిక

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 03**

గణపురం మండల కేంద్రంలోని 141 వ బూత్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడిగా పెండ్యాల శ్రీకాంత్, బూత్ సెక్రటరీగా దుప్పటి అజయ్ వర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు బిజెపి మాజీ మండల అధ్యక్షులు జిట్టబోయిన సాంబయ్య గారు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కన్వీనర్ దుప్పటి భద్రయ్య గారు బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాదాసు మొగిలి బిజెపి మండల ఉపాధ్యక్షులు చింత రెడ్డి పాపి రెడ్డి గారు బిజెపి మండల నాయకులు దూదపాక సతీష్, బోనగాని రాజశేఖర్,జన్నే పవన్ కళ్యాణ్, కొయ్యల అంబేద్కర్ ఇంజపెల్లి ఋషి పాల్గొన్నారు





## సర్వమానవాళి సుఖసంతోషాలతో జీవించాలి

**దాస్యం వినయ్ భాస్కర్.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి.** భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం రోజున బాలసముద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో అజ్మీర్ ఖాజా గరీబ్ నవాజ్ రహమతుల్లా అలయ్ దర్గాకు గిలాఫ్ ను సమర్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ప్రతీ సంవత్సరం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గిలాఫ్ ప్రతీ ఏటా పంపేవారమని, ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ పార్టీ హనుమకొండ జిల్లా పక్షాన సైతం గిలాఫ్‌ను పంపిస్తున్నామని వినయ్ భాస్కర్ తెలిపారు. అల్లా అందరిని క్షేమంగా చూడాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నయీమొద్దీన్, ఎండీ పాషా , అన్వర్ అలీ, ఎండీ అఫ్జల్, ఎండీ ఇస్మాయిల్, ఎండీ సిరాజ్, ఎండీ ఖలీల్, తస్లీమ్, నయీమ్, అక్బర్, ఫకీర్, రహీమ్, అఫ్రీన్, బియా, సమ్దాని, సర్దార్, యాకుబ్, అబ్దుల్లా ఖాన్, హస్సేన్, అన్వర్, షకీల్, మహమూద్ ఖీలే, అజారుద్దీన్, అహ్మద్, పార్టీ శ్రేణులు పులి రజినీకాంత్, పబ్బోజు శ్రీకాంత్ చారీ, బచ్చు అనిల్ కుమార్, బైరపాక ప్రశాంత్, చాగంటి రమేష్, శ్రీనివాస్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**హసన్ పర్తి,జనవరి-03(ప్రజాజ్యోతి):**



మహిళా సాధికారత కోసం, సమానత్వం కోసం పోరాడిన తొలితరం ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని వంగపహాడ్ హై స్కూల్ హెడ్మాస్టారు సుజాత అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో గ్రామస్తులు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య లేక వివేకం తగ్గిందని,వివేకం లేక నీతి తగ్గిందని,సంపద లేక శూద్రులు, స్త్రీలు వెనుకబడిపోయారని ఆనాడే గ్రహించి పూలే దంపతులు ప్రజలను చైతన్యపరిచి 1846 నుండి 1876 వరకు 50 కి పైగా బాలికల పాఠశాల లను నెలకొల్పి స్త్రీల చైతన్యానికి పునాది వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాత , ఉపాధ్యాయులు స్వరూప,శ్రీలత, అరుణకుమారి,రాణి , మాలతీదేవి,శ్రీదేవి,అంజనీ దేవి, మహమద్ బాను లను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ దోమ కుమార్ కాంగ్రెస్ నాయకులు పోలం అనిల్ రెడ్డి,మార్త రవీందర్,నలుబోల రవీందర్, తిట్టే కుమారస్వామి,ఇంజపురి రాములు, గుండు అశోక్, సుగుణాకర్, సూర్యనారాయణ చంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

## పూలే జయంతి కి బి ఆర్ నాయకుల నివాళి

**హసన్ పర్తి,జనవరి-03(ప్రజాజ్యోతి):**

విద్యతోనే వనితకు విముక్తి కల్గుతుందని నమ్మి ఎన్నో పాఠశాలలు నెలకొల్పిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని బిఆర్ఎస్ హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రజినీ కుమార్ అన్నారు. భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ ఎస్ డిఎల్ సిఇ ప్రాంగణంలో సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల పిఏసిఎస్ డైరెక్టర్ చుంచు విజేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చుంచు రవి,సూరం వాసుదేవ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ ప్రవీణ్ కు స్వాగతం పలికిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు

**హసన్ పర్తి,జనవరి-03(ప్రజాజ్యోతి):**



పరకాల పర్యటనకు వెళుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ ను బి ఆర్ ఎస్ శ్రేణులు దేవన్నపేట రింగ్ రోడ్డు సమీపంలో కలిసి స్వాగతం పలుకుతూ పూల బొకేతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఎస్ పి మాట్లాడుతూ పార్టీ పరంగా పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. అలాగే అధికార పార్టీ చేస్తున్న పొరపాటులను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఉండాలని సూచించారు. కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు చాతల్ల వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షులు డా. బండి రాజనీకుమార్,మాజీ సర్పంచ్, చుంచు రవీందర్, నాయకులు, సూరం వాసుదేవ రెడ్డి, సూరం మనోహర్ రెడ్డి, సుంచు విజేందర్, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వమానవాళి సుఖసంతోషాలతో జీవించాలి
## దాస్యం వినయ్ భాస్కర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి.** భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం రోజున బాలసముద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో అజ్మీర్ ఖాజా గరీబ్ నవాజ్ రహమతుల్లా అలయ్ దర్గాకు గిలాఫ్ ను సమర్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ప్రతీ సంవత్సరం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గిలాఫ్ ప్రతీ ఏటా పంపేవారమని, ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ పార్టీ హనుమకొండ జిల్లా పక్షాన సైతం గిలాఫ్ను పంపిస్తున్నామని వినయ్ భాస్కర్ తెలిపారు. అల్లా అందరిని క్షేమంగా చూడాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నయీమొద్దీన్, ఎండీ పాషా , అన్వర్ అలీ, ఎండి అఫ్జల్, ఎండీ ఇస్మాయిల్, ఎండీ సిరాజ్, ఎండి ఖలీల్, తస్లీమ్, నయీమ్, అక్బర్, ఫకీర్, రహీమ్, అఫ్రీన్, బియా, సమ్దాని, సర్దార్, యాకుబ్, అబ్దుల్లా ఖాన్, హుస్సేన్, అన్వర్, షకీల్, మహమూద్ ఖిలే, అజారుద్దీన్, అహ్మద్, పార్టీ శ్రేణులు పులి రజినీకాంత్, పబ్బోజు శ్రీకాంత్ చారీ, బచ్చు అనిల్ కుమార్, బైరపాక ప్రశాంత్, చాగంటి రమేష్, శ్రీనివాస్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవం హర్షదాయం
**ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంపిడిఓ పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ మహిళలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగడానికి గాను ఎన్నో అవమానాలు అవహేళనలు ఎదుర్కొని జీవితాన్ని త్యాగం చేశారని మహిళల కోసం విద్యాలయాలు ఏర్పాటు చేయడంలో విశేష కృషి చేశారని వారి బాటలో పయనించి మహిళా ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మహిళా ప్రజా ఉపాధ్యాయులు యస్ రమాదేవి, షీలా, కళ్యాణి, మమత, స్వాతి, అరుణాదేవిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపిఓ ఇందిర, ఉపాధ్యాయులు బిక్షపతి, రాణా,పంచాయతీ కార్యదర్శులు, ఈజియస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యు జె ఐ)
## అధ్యక్షునిగా కొండ్రాజ్ ప్రవీణ్ కుమార్





**భీమదేవరపల్లి జనవరి 3 ప్రజా జ్యోతి...** వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా భీమదేవరపల్లి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా శుక్రవారం కొత్తకొండ హరిత హోటల్ లో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా అరుకాల అజయ్ కుమార్, అధ్యక్షునిగా కొండ్రాజ్ ప్రవీణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శిగా ఉప్పుల సంపత్ కుమార్ ఉపాధ్యక్షులుగా గౌడ చంద్రబాబు, సట్ల వెంకటేష్, కోశాధికారిగా గొర్రె కుమారస్వామి, సహాయ కార్యదర్శులుగా బొల్లంపల్లి రాజు కార్యవర్గ సభ్యులుగా ఎర్రబెల్లి రమణారెడ్డి, మాడుగుల సంపత్, కన్నబోయిన రాజ్ కుమార్ బొల్లంపల్లి శ్రీనివాస్ రొంటాల అజయ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు అక్రిడేషన్ల కోసం తమ సంఘం కృషి చేస్తుందని వివరించారు. జర్నలిస్టులందరూ ఒకే తాటిపైకి వచ్చి మన హక్కుల కోసం ఉద్యమించాలని ఆయన కోరారు.

## చదువుల తల్లి సావిత్రి భాయి పూలే కి ఘననివాళి!
**భీమదేవరపల్లి జనవరి 3 ప్రజా జ్యోతి...**



సావిత్రిబాయి పూలే 194 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర భారతదేశానికే ఆదర్శమని అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం వద్ద గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూమహిళ హక్కుల కోసం కుల వివక్ష విముక్తి కోసం సావిత్రిబాయి పూలే అనేక పోరాటాలు చేశారని. అదేవిధంగా మహిళా అభ్యున్నతి కోసం తన భర్త జ్యోతిబాపూలే వద్ద చదువు నేర్చుకుని మహిళా పాఠశాల నెలకొల్పి మహిళలోకానికి అక్షరాలు నేర్పి భారత దేశంలో మహిళలను అగ్రగామిగా నిలిపిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు. అగ్రకుల వ్యవస్థ సావిత్రిబాయి పైన కుట్రబోని మహిళలకు చదువు చెప్పకుండా చేయాలని ఆమెను అవమానిస్తూ దుర్భాషలాడుతూ పేడ నీళ్ళు సైతం పైన పోసిన మొక్కవోని దీక్షతో స్త్రీ జాతి విముక్తి తన ధ్యేయమని సంకల్పించి ముందు నడిచి పోరాటం చేసి అక్షరాలను తీర్చిదిద్దిన వీర వనిత సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు తోడ్పడాలి
**హసన్ పర్తి,జనవరి-03(ప్రజాజ్యోతి):**

తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ హసన్పర్తి లో మాత సావిత్రి బాయి పూలే 194 వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి. సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. జయంతి సందర్భంగా స్కూల్లో విద్యార్థులను సమావేశ పరిచి ఘననివాళులు అర్పించిన ఉపాధ్యాయులు.



## జిల్లా ఇంగ్లీష్ ఒలంపియాడ్, ఎలక్యూషన్ టెస్ట్ మండల విద్యార్థులు ఎంపిక

**భీమదేవరపల్లి జనవరి 3 ప్రజా జ్యోతి....** తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్, ఎలక్యూషన్ మండల స్థాయి పోటీలు శుక్రవారం జడ్పీహెచ్ఎస్ గట్ల నర్సింగాపూర్ లో జరిగాయి. ఈ పోటీలకు మండలంలోని జెడ్పిహెచ్ఎస్ గట్ల నర్సింగాపూర్ స్కూల్ విద్యార్థులు, టిఎస్ మోడల్ స్కూల్ ముల్కనూర్ విద్యార్థులు ,జడ్పిహెచ్ఎస్ కొత్తకొండ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మండల స్థాయి పోటీలలో జడ్పీహెచ్ఎస్ గట్ల నర్సింగాపూర్ స్కూలుకు చెందిన 9వ తరగతి విద్యార్థులు బొంతల సృజన , జే అఖిల , జి ఉత్తేజిత స్ట్రీమ్ వన్ విభాగంలో ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాలలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్ట్రీమ్ టు విభాగంలో టీఎస్ మోడల్ స్కూల్ ముల్కనూర్ విద్యార్థులు ఎస్ అక్షయ, వి బ్లెసీనా ప్రథమ ,ద్వితీయ స్థానాలలో నిలిచారు. ఎలక్యూషన్ పోటీలలో స్ట్రీమ్ వన్ విభాగంలో జెడ్ పి హెచ్ ఎస్ గట్ల నర్సింగాపూర్ విద్యార్థులు బి. సృజన, జి. ఉత్తేజిత ప్రథమ , ద్వితీయ స్థానాలు సాధించి జిల్లా ఉపన్యాస పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా స్ట్రీమ్ టు విభాగంలో ఉపన్యాస పోటీలలో టీఎస్ మోడల్ స్కూల్ విద్యార్థి జె కార్తీక్ ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్టులో , ఎలక్యూషన్ టెస్టుల్లో గట్ల నర్సింగాపూర్ విద్యార్థులు ప్రథమ ,ద్వితీయ స్థానాలకు ఎంపిక కాబడి జిల్లా స్థాయి ఇంగ్లీషు ఒలంపియాడ్ టెస్ట్ కు ఎలక్యూషన్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ప్రతిభను గట్ల నర్సింగాపూర్ ఉపాధ్యాయులందరూ కొనియాడారు . ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కే శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ భాగ్యలక్ష్మి జిల్లాస్థాయికి ఎంపిక కాబడిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.



## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**కొత్తగూడ జనవరి 3 (ప్రజాజ్యోతి)**

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా కొత్తగూడ మండలం జడ్.పి.హెచ్.ఎస్ . పొగుళ్లపల్లి పాఠశాలలో శ్రీ సిహెచ్ విష్ణువర్ధన్ రావు, ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఈ పాఠశాలలో ఉన్న మహిళా ఉపాధ్యాయులను మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా వారిని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల తర్వాత సావిత్రిబాయి పూలే యొక్క సేవలను గుర్తించి మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా సావిత్రిబాయి పూలేను నేటి బాలికలు ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నెల్లుట్ల .భాస్కర్, ఎన్ .సుమన్ ,డి .సుధాకర్, ఎం రాజ్ కుమార్, ఎండి. పాషా మీయా, వి .నరసయ్య, ఓ .సాంబయ్య ,ఎం .రాంబాబు, జె .జుమ్మేలాల్, ఎం. సురయ్య ,సిహెచ్ దేవి బీ. శ్రీలత , వి.మదన్మోహన్ ,వి .మాధవి మరియు టీ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, జనవరి 03 ( ప్రజాజ్యోతి ) :-** నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి ఘనపూర్ స్టేషన్ డి.యస్ వెంకన్న కార్యాలయ సిబ్బందితో కలిసి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది డి.ఎ.ఒ. వెంకన్న నాయబ్ తహశీల్దార్లు టి.క్రాంతికుమార్, సునంద, సీనియర్ సహాయకులు, శ్రీప్రియ, ఆర్.డి.ఒ.సి.సి. ఉపేందర్. జూనియర్ సహాయకులు శ్రీనివాస్, వంశి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జీపీ సిబ్బందికి పెండింగ్ వేతనలు వెంటనే ఇవ్వాలి

**టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి**

**కొత్తగూడ జనవరి3 ( ప్రజాజ్యోతి)**



కొత్తగూడ మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( టి యు సి ఐ అనుబంధం హెచ్-106)రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. నేడు కొత్తగూడ ఎంపీడీఓ కు పెండింగ్ వేతనాల కోసం నేడు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కోసం తమ జీవితం ను క్రొవత్తిలా కరిగిస్తున్న జీపీ సిబ్బందికి 6నుండి 12 నెలలు జీతాలు పెండింగ్ ఉన్నాయని అన్నారు. 51వ జిఓను సవరణ చేసి 2024 జనాభా కు అనుగుణంగా సిబ్బంది సంఖ్య ను పెంచాలని అన్నారు. ఉన్న వారిపై పని భారాన్ని తగ్గించాలని అన్నారు, ఒకటో తారీఖున అందరికి జీతాలు ఇచ్చినట్టుగా గ్రామపంచాయతీ సిబ్బందికి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. జీపీ సిబ్బంది జేఏసీ అధ్వర్యం లో దశల వారి ఉద్యమం చేసినా ప్రభుత్వం స్పందించటం లేదని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక విధానాలపై సమరశీల పోరాటాలు ఐక్యంగా నిర్వహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో సంయుక్త మండలాల అధ్యక్షుడు గుండె శ్రీను, ప్రధానకార్యదర్శి ఈసం కాంతారావు, ఉపాధ్యక్షులు మిడత పల్లి రవి, తో పాటుగా , రాజయ్య, లక్ష్మ తదితరులు పాల్గొన్నారు .స్పందించిన ఎంపీడీఓ పరిశీలన చేసి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు



**తొర్రూరు, జనవరి 3 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు మండలం పోలేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులను ఆదర్శ పాఠశాల కమిటీ పక్షాన, పాఠశాల పక్షాన ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు భీమా,ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎల్లమ్మ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,మహిళా ఉపాధ్యాయురాళ్లు స్వాతి,సుమలత,ఝాన్సీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ పెంపు పట్ల రైతులు హర్షం

**టేకుమట్ల జనవరి 3 ప్రజాజ్యోతి న్యూస్**

దేశవ్యాప్తంగా రైతన్నలకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి రూ. 6 వేల నుండి 10 వేలకు పెంచడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు టేకుమట్ల మండల బిజెపి ప్రధానకార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్ అన్నారు.శుక్రవారం రోజున టేకుమట్ల మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతన్నల కోసంఅనేకసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అవి సమర్థవంతంగా అమలు అవుతున్నాయని తెలిపారు.ప్రకృతి వైపరీత్యాలతో తల్లడిల్లుతున్న రైతన్నలను ఆదుకోవడానికి ఫసల్ బీమాపథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దీని పరిధిని కూడా పెంచిందన్నారు.దీనికి 69,515 కోట్లు కేటాయించింది అనితెలిపారు.ఈపథకంతో నాలుగు కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరనుంది అనిఅన్నారు.రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే రైతన్నలను గుర్తించి 2025 మొదటి కేంద్ర క్యాబినెట్ భేటీని రైతు సంక్షేమం శ్రేయస్సు కోసం అంకితం చేయడం బిజెపి ప్రభుత్వం గొప్పతనం అనిఅన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**– మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి**

**– జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**మరిపెడ,జనవరి03(ప్రజాజ్యోతి)**




పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైద్య అధికారి డాక్టర్ గుగులోతురవిఅన్నారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని బాలవికాస కార్యాలయంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు.దోమలు నీటి నిల్వల్లో వృద్ధి చెందుతాయని,దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడంతోపాటు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఆరోగ్య నియమాలను ప్రతిఒక్కరూ పాటిస్తూ వ్యాయామం చేయాలని సూచించారు.ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంఎల్ హెచ్ పి సిరి, సూపర్వైజర్లు సుదర్శన్,ఆచార్యులు, ఏఎన్ఎం ఝాన్సీ, జనవికాస సంస్థ మండల కోఆర్డినేటర్లు గంధసిరి ఉపేంద్ర,జుజ్జూరి ఉపేంద్ర దోనికెన ఉపేంద్ర, ఆశా కార్యకర్తలు జ్యోతి,లలిత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునులను సన్మానించిన బి.సి. మహిళా నాయకురాలు పద్మ.

**రాయపర్తి ,జనవరి 3, ప్రజా జ్యోతి.**

రాయపర్తి మండల బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయును లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా బీసీ మహిళా మండలి నాయకురాలు బొట్ల పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం మహిళలను గుర్తించడం గర్వకారణమన్నారు. మండలకార్యక్రమంలోబొట్ల లక్ష్మీ శ్రీనివాస్, గజ్వేల్లి అనంత ప్రసాద్, పాము మనోహర్, ముద్ర పోయినా వెంకన్న, నాగార్జున, బీసీ యూత్ మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పాలకవర్గ సమావేశంలో టీజీ క్యాబ్ ఛైర్మన్ రవీందర్ రావు





హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి.

వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రోజు నిర్వహించిన డిసిసిబి బ్యాంక్ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు. ఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలపై, టర్నోవర్స్, బ్యాంక్ పురోగతి పై, ఐటి రంగం, నెట్ వర్క్ పై, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్, ఆర్బీఐ మరియు నాబార్డ్ సర్కులర్ల అమలుపై, రైతు రుణ మాఫీపై వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ డిసిసిబి డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని ఛైర్మన్ మరియు డైరెక్టర్లు సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం పాలకవర్గ సభ్యులతో కలిసి ఛైర్మన్ డిసిసిబి బ్యాంక్ నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, వైస్ ఛైర్మన్ వేంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్లు రమేష్, రంజిత్, హరి ప్రసాద్, రమేష్, ఉపేందర్ రెడ్డి,రాజశ్వర్ రెడ్డి, మురళీధర్ రావు, గోపాల్ రావు, యాదగిరి రెడ్డి, నర్సింగ రావు, శ్రీనివాస్ రెడ్డి, రవిరాజు, టీజీ క్యాబ్ డిజిఎం శ్రీనివాస రావు, డిసిసిబి డిజిఎం అశోక్, ఏజిఎం రాజు, మేనేజర్ నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీభాయి పూలే చిత్రపటానికి వరంగల్ కుడా ఛైర్మన్ నివాళి


హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి.



సావిత్రీభాయి పూలే జయంతి సందర్భంగా హనుమకొండ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆమె చిత్రపటానికి నివాళి అర్పించిన వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. కుడా ఛైర్మన్ తో పాటు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పలువురు ఉన్నారు. సందర్భంగా కుడా ఛైర్మన్ పలువురు ఉపాధ్యాయునిలకు శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. సావిత్రీభాయి పూలే జయంతిని ఇక నుంచి 'మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం' గా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ జయంతి రోజును 'స్టేట్ ఫంక్షన్' గా జరపాలని నిర్ణయించిందని ఈ సందర్భంగా తెలిపారు.

# పేపర్ బాయ్ ని అభినందించిన ఎమ్మెల్యే కడియం





## రక్షిత్ విద్యార్థులకు ఆదర్శం ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి:

హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పేపర్ బాయ్ రక్షిత్ పుట్టినరోజు సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయం 5 గంటలకు లేచి ఓ వైపు పేపర్ బాయ్ గా పని చేస్తూ మరోవైపు వడ్డేపల్లి ప్రభుత్వ పాఠశాలలో 7 వతరగతి చదువుతూ విద్యలో రాణిస్తున్న రక్షిత్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభినందించారు. చిన్న వయసులోనే ఇంటింటికి పేపర్ వేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న రక్షిత్ పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శనీయమని అన్నారు. ఇలాగే కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థి రక్షిత్ పుట్టినరోజు సందర్భంగా నూతన వస్త్రాలు, పుస్తకాలు కొనుగోలు చేసుకోమని కొంత నగదును ఎమ్మెల్యే బహుమతిగా అందజేశారు.

# కలెక్టరేట్ లో సావిత్రిబాయి పూలే జయంతి

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి.



దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, తదితరులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించిన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన మహిళా ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ తదితరులు ఘనంగా సన్మానించారు. కుడా ఛైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఈవో వాసంతి, మహిళా ఉపాధ్యాయులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోదాం

బచ్చన్నపేట జనవరి 03(ప్రజాజ్యోతి):



చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోదామని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ లోని మల్లు స్వరాజ్యం కాలనీలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఉపాధ్యక్షురాలు సహాయ కార్యదర్శి కర్రె మమత,కొమ్ము సిరిష,లు మాట్లాడుతూ. సావిత్రిబాయి పూలే భారతదేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకు పోతామని అన్నారు. సావిత్రిబాయి పూలే శూద్రులు అస్పృశ్యులు పేదలు అంటరాని కులాలుగా అగ్రకుల పెత్తందారులు భూస్వాములు దొరలు రజరికాలు వీరందరూ కలిసి పేదలు చదివితే చదివిన వారికి చెవుల సీసాలు పోసి చదువుకోకుండాచేసినవారికి అనగారిన వర్గాలను ఏకం చేసి వారికి చదువు చెప్పిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఆమె ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా మహిళ మణులందరూ ముందుకు రావాలని అందరికీ విద్య అందే విధంగా మహిళలంతా ఆమె ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా మహిలలు పోరాటాలకు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి కవిత,కర్రె పరమేశ్వరి, ఎనగందుల స్వప్న, ముక్క పద్మ,లక్కపల్లి సౌభాగ్య, తుడుం అనిత, గుడ్ల హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# మాంజా అమ్మకం దారుల అరెస్ట్

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి.

మాంజా (పతంగులు ఎగరడానికి ఉపయోగించే దారం) అక్రమ విక్రయాలపై విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం దాడి చేసి పట్టుకున్నారు. శనిగారపు అరవింద్, ఎండి ఇషాక్, మంద శ్రీనాథ్ లు కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నిషేధిత మాంజ అమ్ముతున్నారని సమాచారంతో టాస్క్ ఫోర్స్ సీఐ రంజిత్ కుమార్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించగా నిందితుల నుండి 115 కట్టలు వాటి విలువ రూ. 2,30,000/- ఉంటుందని వాటిని స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం ఖాజీపేట పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. ఈ తనిఖీలలో ఎస్సై దిలీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**గణపురం ప్రజా జ్యోతి జనవరి 03**

ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘసంస్కర్త ,మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3వ తేదీని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరపాలని నిర్ణయించిన తరుణంలో చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు పాఠశాల యాజమాన్యం 25 మంది మహిళ టీచర్లను గౌరవిస్తూ, శాలువా లతో పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాలను స్థాపించి స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమ కారిణి అని, ప్రతి మహిళా టీచర్ ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులకు తల్లి వలె ఆటలు, పాటలు




నేర్పిస్తూ వివిధ రకాల కృత్యాధార బోధన ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం చాలా అభినందనీయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**భూపాలపల్లి బ్యూరో జనవరి 3 (ప్రజా జ్యోతి)**

మహాదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో మొదటగా ఆసుపత్రి సూపరిండెంట్ గంట చంద్రశేఖర్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో స్త్రీలకు సమానత్వం స్వేచ్ఛ విద్య ప్రాధాన్యంపై సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతయ్య చిత్రపటానికి పూలమల వేసి మాట్లాడుతూ ఈ సమాజంలో స్త్రీలకు మహిళ రిజర్వేషన్లు కల్పించబడ్డాయి అంటే సావిత్రిబాయి పూలే చదువులు నేర్పడం వల్లనే అని అన్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం స్వామి, బుడగ బెడ సంఘం అధ్యక్షుడు రాముడు,



వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్ల సమ్మి రెడ్డి .మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు దళిత సంఘ సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య మండల నాయకులు జిల్లెల్ల నాగరాజు జన సేన నాయకులు శేఖర్ యువజన మండల అధ్యక్షులు మంథని రవితేజ, ఎమ్మార్పీఎస్ నాయకులు సదానందం, హస్పటల్ సిబ్బంది స్టాఫ్ నర్స్ మరియు వివిధ కుల సంఘ రాజకీయ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంగ్లభాష పై ప్రావిణ్యాన్ని పెంపొందించుకోవాలి

**హెచ్ఎం గారె కృష్ణమూర్తి.**

**రాయపర్తి, జనవరి 3, ప్రజా జ్యోతి.**

బీఆంగ్ల భాషపై విద్యార్థులు ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి అన్నారు.శు క్రవారం మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్టా ఆధ్వర్యంలో ఆంగ్ల భాష పై మండల స్థాయి లో విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లం పట్ల విద్యార్థులందరూ అవగాహన కలిగి ఉండాలని ఆంగ్ల భాష యూనివర్సల్ లాంగ్వేజ్ గా పరిగణించబడుతున్నందున దాని ప్రాముఖ్యతను తెలుపుతూ విద్యార్థులందరూ కూడా ఆంగ్ల భాష పట్ల మక్కువ పెంచుకోవాలని అన్నారు. పై చదువులకు పోయేటువంటి విద్యార్థులందరికీ మీ అంశాలు ఆంగ్ల భాషలోనే ప్రచురితమవుతున్న సందర్భంలో భయం లేకుండా విద్యార్థులు ఆంగ్లం నేర్చుకోవాలని అందుకు ప్రాక్టీస్ చేయుటకు గాను ప్రతి పాఠశాల యందు వారంలో ఒకరోజు ఆంగ్ల భాషను మాత్రమే ఉపాధ్యాయులు,విద్యార్థులు మాట్లాడే విధంగా చొరవ చూపాలని వారు కోరారు. అనంతరం పోటీలలో గెలుపొందిన ఎండి జుబేర్, రెండవ స్థానంలో కే వర్షిని,ఉపన్యాస పోటీలో ప్రథమ స్థానంలోఎన్నికైన విద్యార్థి షకీలా, రెండవ స్థానంలో బి శైలజ విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించేటువంటి ఎల్టా పోటీలలో పాల్గొననునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ రమేష్,రోజారాణి,జి సున్నిత,ఎస్ గోవర్ధన్,జి భోజ్యా,వి శిరీష,కే దయాకర్, ఎంఏ అన్వర్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు




## లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**రాయపర్తి ,జనవరి 3, ప్రజా జ్యోతి.**

మండల కేంద్రంలోని లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శు క్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పాఠశాల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఉమా రవిచంద్ర మాట్లాడుతూ సంఘసంస్కర్త మహిళ అభ్యున్నతి కృషి చేసిన మహా మనిషి సావిత్రిబాయి పూలే వర్ధంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరపాలని జీవో విడుదల చేయడం హర్షనీయమన్నారు. మహిళా ఉపాధ్యాయులకు అవార్డులు ఇవ్వడం అభినందనీయం అని అన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రవిచంద్రన్ హెచ్ఎం ఉమా దేవిని ఉపాధ్యాయులు సత్కరించారు. ఉపాధ్యాయులు సబితా ,స్వర్ణలత, అన్నపూర్ణ, అనురాధ ,భాగ్యలక్ష్మి ,స్వాతి, జ్యోతి ,శ్వేత, పూజ ,జరీనా , స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## ములుగుపల్లి విద్యార్థులకు క్రీడ దుస్తుల పంపిణీ

**మహాముత్తారం, జనవరి 3. ప్రజాజ్యోతి**



సూర్య కిరణ్ వెల్ఫేర్ అసోసియేషన్ హన్మకొండ ఆధ్వర్యంలో ములుగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. స్త్రీ విద్య వ్యాప్తికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు ఎనలేనివని ప్రతి బాలిక చదువుకొని విద్యావంతులు కావాలని సూచించారు. చదువు యొక్క ప్రాముఖ్యత గూర్చి వివరించారు. సూర్య కిరణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాలకు గత రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులకు క్రీడా దుస్తులతో పాటు విజ్ఞాన విహారయాత్ర కి తీసుకు వెళ్ళడం తో విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. సూర్యకిరన్ సొసైటీ భవిష్యత్తులో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి బడుగు బలహీన వర్గాల పిల్లలకు సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. సూర్యకిరన్ వెల్ఫేరు సొసైటీ అధ్యక్షులు తూడి విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని విద్యార్థులు ప్రాథమిక దశ నుండే కష్టపడి చదవాలని తల్లిదండ్రులకు,పాఠశాలకు సమాజానికి తగిన పేరు తేవాలని తెలిపారు. భవిష్యత్తులో ములుగుపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అన్నివేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య కిరణ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో సూర్య కిరణ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు చంద్రమౌళి చంద్రారెడ్డి ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అనిల్ నాయక్ కామిడి సతీష్ రెడ్డి,పెనుకల యాదగిరి, డి. సుధాకర్ రెడ్డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సంపంగి సదయ్య,నాగరాజులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు అందుకున్న చంద్రకళ

**మహాముత్తారం,జనవరి 3. ప్రజాజ్యోతి**

మండలంలోని ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ టీచర్ గా పనిచేస్తున్న చంద్రకల జాతీయ మహిళా ఉపాద్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవార్డుల కార్యక్రమంలో భూపాల్ పల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి జిల్లా విద్యాధికారి రాజేందర్,సెక్టరియల్ అధికారుల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారం అవార్డు అందుకున్నారు. సుమారు 26 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో పనిచేసి విద్యార్థులను ఉన్నత పౌరులుగా ఎదగడానికి కృషి చేసారని అన్నారు. ములుగుపల్లి పాఠశాలలో వారి సేవలు ఎనలేనివని కొనియాడారు. ములుగుపల్లి పాఠశాల సోషల్ టీచర్ చంద్రకల జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి,ఉపాద్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అనిల్ నాయక్ సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి పెనుకుల యాదగిరి, గొంతి సుధాకర్ రెడ్డి,వెంకటేష్,ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయురాలు కొంకలా గీత రెడ్డి,సంపంగి సదయ్య నాగరాజు,రాజు లు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**బచ్చన్నపేట జనవరి 03 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మరియు ఇతర అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పులే 194 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల చేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ తను భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సంఘసంస్కర్తగా సామాజిక స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రకమని సావిత్రిబాయి పూలే ఆశలను నెరవేరుస్తామని ఆమె యొక్క చరిత్రను స్మరించి కోవలసిన అవసరం ఎంతైనా ఉందని తాను అనుకున్న విద్యను అందరికీ అందేలా కృషి చేస్తామని ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ, అల్వాల రాజు మాదిగ, జోగి రెడ్డి,శ్రీపతి ప్రశాంత్ మాదిగ ,పాకాల కుమార స్వామి మాదిగ,



తుడుం రాజ్ కుమార్ మాదిగ, అల్వాల అనిల్ కుమార్ మాదిగ,అల్వాల విజయ్ మాదిగ,తుర్కపల్లి శ్రీనివాస్ మాదిగ, మనపెల్లి భూమయ్య, కొల్లూరి రవి, అలవాల సిద్దులు, భావనలపెల్లి శ్రీను, గుడ్ల మనోహర్, పెంటయ్య, చెప్పాల మల్లయ్య, బండారి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జై పాల్ సింగ్ ముండా జయంతి వేడుకలు

**మంగపేట, జనవరి 03(ప్రజాజ్యోతి):**



ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసి నల్లెబోయిన లక్ష్మణ్ రావు అధ్యక్షతన జై పాల్ సింగ్ ముండా 122వ జయంతిని మంగపేట మండలంలో ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆదివాసీల నాయకులు గొప్ప వీరయ్య,గుమ్మడి సోమయ్య, అయ్యోరి యానయ్య,మద్దెల అంజయ్య జబ్బ రవి,తోలెం నర్సింహా రావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ జై పాల్ సింగ్ ముండా ఆదివాసీల కొరకు ఇతను భారత రాజ్యాంగం లో 5.6వ షెడ్యూల్ రాసిన జై పాల్ సింగ్ జయంతిని భారత దేశం లో ఆదివాసీ గిరిజనులు దేశ వ్యాప్తంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై పాల్ సింగ్ ముండా కమిటీ పోలేబోయిన ఆదినారాయణ, తాటి నాగరాజు,పూనెం రాములు,కొమరం రవి, అన్నెబోయిన సమ్మయ్య, పోదెం నాగేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైల జయరామిరెడ్డి చెట్టుపెల్లి వెంకన్న భగవాన్ రెడ్డి, సురేందర్, రాజమల్లు సుకుమార్, మల్లేష్, సురేష్, ఆదివాసీ నాయకులు కబ్బాక లక్ష్మణ్, మారబోయిన గోవర్ధన్, తోలెం సుధాకర్ కుర్సం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షాను మంత్రి వర్గం నుంచి తొలగించాలి: ధనియాకుల రామారావు,గుండా వెంకట్ రెడ్డి


**గార్ల,జనవరి 03 (ప్రజా జ్యోతి)** అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు జిల్లా కాంగ్రెస్ నాయకులు గుండా వెంకట్ రెడ్డి,లు డిమాండ్ చేశారు. ఏఐసిసి, పీసీసీ పిలుపులో భాగంగా అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దనియాకుల రామారావు ఆధ్వర్యంలో జై భీమ్ ,జై సంవిధన్ అభియాన్ ర్యాలీని స్థానిక నెహ్రూ సెంటర్ నుంచి పుర వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ బాపనపల్లి సుందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అందనాల రాజీవ్ నాయుడు, కట్టా శ్రీనివాస్, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా అశోక్,జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు షేక్ యాకుబ్ పాషా,గంగవత్ రాంసింగ్,తేజావత్ చిలకబాబు, నేతగాని నాగేశ్వరరావు, బానోత్ భీముడు,కోలా



కుమార్ గౌడ్,బానోత్ హాథిరామ్ నాయక్,లింగాల నాగేశ్వరరావు,మలోత్ మన్సింగ్,మలోత్ రామారావు, గులగట్టు బాబారావు,బొడ్డు నరసింహారావు, సురేష్ దేశ్యతండా,మలోత్ సురేష్,కడియం వెంకన్న, ఇమ్మడి రామకృష్ణ, చిర్ర సుమంత్, చింతల కోటేశ్వరరావు, నాసర్ల వీరభద్రం,పడిత్య,మాణిక్యాలరావు, విఠల్ నాయక్,గోపి వెంకటేశ్వర్లు, భుక్య రావి నాయక్, భుక్య రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక అధ్యక్షుడుగా బొంగోని నరేష్ గౌడ్

**టేకుమట్ల జనవరి 03 ప్రజాజ్యోతి న్యూస్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శుక్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బొంగోని నరేష్ గౌడ్ ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు అంబుల కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి సంతోష్ గౌడ్, కోశాధికారి ఎడ్ల సురేష్ యాదవ్, కార్యదర్శి ఆకునూరి సతీష్ లని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ మండల ప్రెస్ క్లబ్ కోసం నిరంతరం కృషి చేస్తానని మాట్లాడారు. కార్యవర్గ సభ్యులు బొజ్జపెల్లి రాజేందర్, సుంకరపల్లి దేవేందర్, కన్నూరి రమేశ్,మేడిపల్లి నరేష్, కూకట్ల దేవేందర్, రొంటాల సురేష్, కుమార్ లు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి జనవరి 3 ప్రజా జ్యోతి.** ఎస్ .ఆర్ .ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సర్వాయి పాపయ్య గౌడ్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో గౌడ సంఘము వినతి మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి, బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమం లో పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రాజ్యాధికారాన్ని దక్కించుకున్న తొలి కల్లుగీత కార్మికుడు బహుజనుల ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న. ఊరు కొడితేనేమి ఫలం? పల్లె కొడితేనేమి ఫలం? కొడితే గోల్కొండనే కొట్టాలి అని 17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ (1650–1709). ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు అని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్, బైరు యాకన్న, మైలారం గౌడ సంఘము అధ్యక్షుల?



## కోటగుళ్లు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 03:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు గోశాల గోమాతలకు భూపాలపల్లికి చెందిన తిప్పర్తి సురేష్ కుమార్ రెడ్డి నివేదిత దంపతులు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మొదట గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువా లు పూలమాలలతో ఘనం గా సన్మానించారు.



గశాల గోమాత లకు దాని బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి

**భూపాలపల్లి బ్యూరో జనవరి 3 (ప్రజా జ్యోతి)** మహాదేవపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ ప్రాంగణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే కి పూలతో నివాళులు అర్పించారు. అనంతరం మెరుగు లక్ష్మణ్ మాట్లాడుతూ ఎస్సీ , ఎస్టీ, బిసి మరియు మహిళలు అందరికీ విద్యను అందించడానికి 1848లో తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో కలిసి మొదటి పాఠశాలను స్థాపించి 1852 వరకు మొత్తం 52 పాఠశాలల ద్వారా వేల మంది విద్యార్థులకు జ్ఞానాన్ని అందించారని అన్నారు. అనంతరం మహాదేవపూర్ మహిళా కార్యదర్శి కల్పన కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్, అల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఆర్గనైజేషన్ లింగాల రామయ్య, ఎస్సై కే. పవన్ కుమార్,మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మరియు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సమస్యలపై బీసీ సంక్షేమ యువజన సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం

**కొడకండ్ల / జనగామ, జనవరి 03 (ప్రజాజ్యోతి) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ,రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, బీసీ సంక్షేమ యువజన విభాగం జనగాం జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి పసునూరి రంజిత్ కుమార్ పిలుపు మేరకు శుక్రవారం కొడకండ్ల మండల బీసీ సంక్షేమ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపోజు విశ్వాస ఆధ్వర్యంలో విద్యార్థులు కొడకండ్ల తహసిల్దార్ ను కలిసి విద్యార్థుల సమస్యలపై మెమొరడం ఇవ్వడం జరిగింది. అనంతరం విశ్వాస్ మాట్లాడుతూ కాలేజీ విద్యార్థులకు సంవత్సరానికి 20వేల రూపాయల స్కాలర్షిప్ ఇవ్వాలని, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ, ఇంటర్, తదితర కాలేజ్ కోర్సులు చదివే బీసీ, ఈబీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులో మంజూరు చేయాలని, బీసీ కాలేజీ హాస్టల్, గురుకుల పాఠశాలలో సొంత భవనాలు నిర్మించాలని, ఐటిఐ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బిల్లులు నాలుగువేల కోట్లు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరశురాం, శివమణి, అరుణ్, సోహెల్, సిద్ధూ, వినయ్, శ్రావణ్, ప్రశాంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద స్థలిని పరిశీలించిన పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి



**కొడకండ్ల / జనగామ, జనవరి 03 (ప్రజాజ్యోతి) :** మండలంలోని రేగుల గ్రామ శివారులో బుధవారం రాత్రి కారు ప్రమాదానికి గురై మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, తానంచర్ల గ్రామానికి చెందిన బానోతు సుమన్ (27), మృతి చెందగా మృతుని తండ్రి దేవోజీ అనుమానాస్పద మృతిగా గురువారం కొడకండ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శుక్రవారం పాలకుర్తి సిఐ. మహేందర్ రెడ్డి ప్రమాద స్థలిని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## చదువుల తల్లి సావిత్రిబాయి కి ఘన సత్కారం

**– ప్రతి ఏటా జనవరి 3న రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి**

**– కృతజ్ఞతలు తెలిపిన డా. కీర్తి సతీష్ కుమార్**

**వరంగల్ సిటీ, జనవరి 3(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏటా జనవరి 3న రాష్ట్ర వ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 3న చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని 'మహిళా టీచర్స్ డే' గా నిర్వహించనున్నట్లు పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేయడమే కాకుండా అన్ని జిల్లాల్లో ప్రతి ఏటా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరిపించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. శుక్రవారం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ఎంజీఎం హాస్పిటల్ లో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్. కీర్తి సతీష్ కుమార్ మాట్లాడుతూ మహిళలు చదువు ద్వారానే జీవితంలో ఉన్నతమైన స్థాయికి వస్తారని సమాజంలో గౌరవించబడతారని చెప్పిన మహానీయురాలు సావిత్రి బాయి పూలే అని అన్నారు. వారి జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలన్న విజ్ఞప్తి మేరకు ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గొప్ప విషయమని, మహిళలు అందరికి ఒక మంచి గుర్తింపుగా విజయానికి సంకేతంగా ఈ నిర్ణయాన్ని భావించవచ్చని అన్నారు. విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బహుజన చైతన్య స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి గౌరవ సావిత్రిబాయి పూలే గారి జయంతి జనవరి 3న "మహిళా ఉపాధ్యాయ దినోత్సవం" గా జరపాలని ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర యావత్ మహిళా లోకం రుణపడి ఉంటాయని అన్నారు.



## మహిళల విద్య ప్రదాత సావిత్రిబాయి పూలే





**పాలకుర్తి జనవరి03( ప్రజా జ్యోతి)** మహిళల విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా మహిళలు విద్య ద్వారా సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోని సాది కారికత సాధించాలని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రమేష్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో జయంతిని ఘనంగా నిర్వహించారు .సంఘసంస్కర్తగా ప్రజలకు ఎన్నో సేవలు చేశారన్నారు. అనంతరం పాఠశాలల మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూలే ఆదర్శవంతమైన జీవితం నృత్య నాటిక ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు జత్రత,అన్నపూర్ణ,మాలతి, జయ శ్రీ శోభ,మెహర్ ఉన్నిసాబేగం, స్టాఫ్ సెక్రెటరీ బలరాం ఉపాధ్యాయ బృందం నరసింహమూర్తి, అశోక్ కుమార్, రవి, రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వద్దిరాజు రవిచంద్ర

**వరంగల్ సిటీ, జనవరి 3(ప్రజాజ్యోతి):**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. కేసీఆర్ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.బిఆర్ఎస్ ప్రముఖులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్ఎస్ ప్రముఖులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని నందినగర్ లోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, మరియు శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత వారి వారి నివాసాలలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.





## లిటిల్ మైండ్ హైస్కూల్ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**దోర్నకల్ జనవరి 3( ప్రజాజ్యోతి )**





లిటిల్ మైండ్ హై స్కూల్ పాఠశాల శుక్రవారం కరస్పాండెంట్ గోగుల మహేశ్వరి ప్రిన్సిపాల్ గోగుల మల్సూర్ ఆధ్వర్యంలో టీచర్స్ తో కలిసి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గూగుల మహేశ్వరి, ప్రిన్సిపాల్ గోగుల మల్సూర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఒక సంఘసంస్కర్త, ఉపాధ్యాయురాలు,రచయిత్రి అని తెలిపారు.ఆమె బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని కొనియాడారు. విద్య ద్వారానే స్త్రీ కి విముక్తి జరుగుతుందని నమ్మిన ఆమె భర్తతో కలిసి 1848లో పూణె పట్టణంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారని అన్నారు.ఆమె ఈనాటి తరానికి ఆదర్శప్రాయురాలని కొని యడారు. ఆమె మనస్ఫూర్తితో ఈనాటి యువతరం సమాజ శ్రేయస్సుకోసం కృషి చేయాలని కోరారు. సావిత్రిబాయిని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వరూప,నవిత,ఉమ, భవాని, భాగ్యలక్ష్మి, శాంతి, శ్రీలత, సుభద్ర, పాల్గొన్నారు

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**కొడకండ్ల / జనగామ, జనవరి 03 (ప్రజాజ్యోతి) :** నూతన సంవత్సరం సందర్భంగా కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లకు శుక్రవారం పాలకుర్తి క్యాంపు ఆఫీసులో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో పాడిపంటలతో, అభివృద్ధి చెందాలని, మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఏఎంసి డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# 3వ రోజుకు చేరిన సివిల్ సప్లైస్ హమాలీల సమ్మె

**– కార్మికులతో చర్చలు జరిపి పెంచిన జీఓ విడుదల చేయాలి**
**– హమాలీల సమ్మె ఉధృతం కాకుండా చూడాలి**
**– హాజరైన ఏఐటియుసి రాష్ట్ర నాయకులు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం వద్ద ప్రభుత్వం పెంచిన హమాలీ రేట్ల జీఓను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లైస్ హమాలీలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 3వ రోజుకు చేరుకుంది.నేటి సమ్మెకు ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్,సివిల్ సప్లైస్ హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం ఒప్పుకున్న హమాలీ రేట్లు రూ. 26నుండి రూ.29 జీఓను 31 డిసెంబర్ వరకు విడుదల చేస్తామని చెప్పి జీఓ విడుదల చేయని కమిషనర్ ను సస్పెండ్ చేయాలన్నారు.పెరిగిన ధరలకనుగుణంగా రూ.29 చెల్లించాలన్నారు.హమాలీ కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద పనిచేస్తున్న హమాలీలకు ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ అమలుచేయాలని డిమాండ్ చేశారు.సివిల్ సప్లై హమాలీ రేట్ల పెంపుకు గత అక్టోబర్ 4న కమిషనర్ సమక్షంలో హమాలీ రేట్లు ఇతర సమస్యలపై చర్చలు జరిగినట్లు తెలిపారు.గత అక్టోబర్ 4 నుండి డిసెంబర్ 5 వరకు జీఓ విడుదల చేసి బకాయిలు చెల్లించాల్సి ఉండగా ఇప్పటికీ అమలు చేయలేదన్నారు.జీఓ అమలుచేసి బకాయిలు చెల్లించేవరకు రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు.ప్రతిసారి హమాలీ రేట్లు పెంచి జనవరి నెలనుండి హమాలీ బకాయిలు కూడా గత కొన్నాళ్లుగా చెల్లిస్తున్నారని, ఈ ఏడాది అంగీకారం జరిగి మూడు నెలలు కావస్తున్న నేటికి జీఓ విడుదల చేయకుండా బకాయి హమాలీ రేట్లు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా బోనస్ రూ. 7500 నుండి రూ.10 వేలు పెంచాలని, యూనిఫాం కుట్టుకూలీ రూ.1200 నుండి రూ.1500,మహిళా కార్మికులకు రూ.6 వేల నుండి రూ.10వేలు ఈఎస్ఐ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వాలని,అన్ని మండల పాయింట్లలో 10వేలటన్నుల గోదాంలు నిర్మించాలని డిమాండ్ చేశారు.కమీషనర్ నిర్లక్ష్యం వల్ల సమ్మె కొనసాగుతుందని,సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెలుగూరి రాంబాబు, రొంటాల రమేష్,ఇనుముల భిక్షపతి,ఇనుముల రఘుపతి,యాట పైడి,మాసపాక భిక్షపతి,లెంకలపెల్లి రాజు, బోయిని అరుణ్,కేతపాక సుమన్,ఎనగందుల రవి, మంద సారంగం,చాతాల కుమార్,ఒరుగంటి క్రిష్ణ, మారపాక రాకేష్,జూపాక మహేష్,బొచ్చు నరేష్,చింత నరేష్,అల్లూరి రాజు,ఈసం పెల్లి కుమారస్వామి, మామిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ బుక్స్ అందజేత

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ఆధ్వర్యంలో లయన్ పుట్ట హరి కిషన్ రెడ్డి సహకారంతో శుక్రవారం ములుగు బాయ్స్ హై స్కూల్,గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినీవిద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ అందజేయడం జరిగింది. ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మెరుగు రమేష్ కార్యదర్శి చుంచు రమేష్ మాట్లాడుతూ..రాబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ వినియోగించుకొని మంచి మార్కులు సాధించాలని కోరారు. స్కూల్ హెడ్ మాస్టర్లు క్యాతం రాజేందర్,కె.వినోద్ కుమార్ మాట్లాడుతూ..ఈ ఆల్ ఇన్ వన్ బుక్స్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, వీటిని మా విద్యార్థులకు ఇచ్చినందుకు లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ లయన్ ఆడెపు రాజు, స్కూల్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం**

**రఘునాథపల్లి , జనవరి 3 ( ప్రజాజ్యోతి)**

బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతు బంధు పథకాన్ని వ్యవసాయ భూములకు కాకుండా గుట్టలకు,రాళ్లకు,కంచెలకు, వ్యవసాయానికి పనికిరాని భూములకు,రియల్ ఎస్టేట్ భూములకు సైతం రైతుబంధు డబ్బులను బడా బాబుల బ్యాంకు ఖాతాలో వేసి వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మాజీ మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు.శుక్రవారం మండల కేంద్రంలోని కేవీఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి తహసీల్దార్ మహ్మద్ మోసిన్ అధ్యక్షతన వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని మండలంలోని పలు గ్రామాలకు చెందిన 27మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 10 లక్షల 89 వేల విలువ గల చెక్కులను, 111 మంది ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ ద్వారా మంజూరైన 1 కోటి 12 లక్షల 12వేల 992 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వ్యవసాయానికి పెద్ద పీట వేసి రైతులను ప్రోత్సహి స్తుందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల పంట రుణమాఫీ చేసి ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగ చేసిందన్నారు.ఈ సంక్రాంతి నుండి రైతు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకాన్ని అందించబోతుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వ్యవసాయం చేసే ప్రతి ఎకరానికి 7,500 చొప్పున అందించబోతుం దని తెలిపారు.అంతకుముందు నిడిగొండ గ్రామంలో ప్రజలతో కలిసి ఏర్పాటుచేసిన ముఖా ముఖి కార్యక్రమంలో ఆయన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని ఆయన అన్నారు.కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాల సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ ఆర్డీవో గోపి రామ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బొల్లం మణికంఠ (అజయ్) జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోనాసి క్రాంతి కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,రెవిన్యూ సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే ఆశయాలు బిఎస్పీతోనే సాధ్యం

**– బిఎస్పీ ములుగు జిల్లా ఇంచార్జి మైన సతీష్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**


బహుజన సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ ఆధ్వర్యంలో మహాత్మ సావిత్రిబాయి పూలే 193వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా ఇంచార్జి మైన సతీష్ హాజరై మాట్లాడారు.దేశంలో చదువులేని బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ అగ్రకుల పేదలకు చదువు నిరాకరించిన రోజుల్లో మనువాద సమాజానికి వ్యతిరేకంగా పోరాటం చేసి జ్యోతిరావు పూలే ఆశయాలను భుజాన వేసుకుని బిసి,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ సమాజానికి చదువు నేర్పుకుంటూ సమాజంలోని రుగ్మతలను రూపుమాపడం కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న పీశ్వా బ్రాహ్మణులు నిరంతరం బహుజన జాతులకు చదువులు నేర్పుతావా అని చెప్పి రాళ్లతో కొట్టిన లెక్కచేయకుండా సమాజానికి చదువు నేర్పిన ఘనత,మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.ఈదేశంలో సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి మాత్రమే నిజమైన వారసురాలని అన్నారు. సావిత్రిబాయి పూలే కలలుగన్న సమతా సమాజం బహుజన రాజ్యం లోనే అది బిఎస్పీతోనే సాధ్యమని సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం బహుజన్ సమాజ్ పార్టీ వెంట బహుజన సమాజం తరలి రావాలని అన్నారు. సావిత్రి బాయి పూలే కృషి వల్లనే విద్యావంతులుగా తయారవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా నాయకుడు కోగిల సుధాకర్,అసెంబ్లీ అధ్యక్షుడు కోగిల అజయ్ కుమార్,సంగి శివ,రాజ్ కుమార్,తిరుపతి,శంకర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఓసి –3లో ప్రమాదం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 3**


గణపురం మండలంలోని సింగరేణి ఓసి –3 ప్రాజెక్టులో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది.మట్టి లోడుతో వెళ్లిన వోల్వో టిప్పర్ వాహనం డంపింగ్ పై అన్ లోడ్ చేసి క్వారీ లోకి వెళుతున్న క్రమంలో దుమ్ము లేవడంతో ముందు వెళ్తున్న వాహనం కనబడకపోవడంతో వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వోల్వో డ్రైవర్ అన్వర్ కు తీవ్ర గాయాలయి క్యాబిన్ లోనే ఇరుక్కొని సుమారు గంటపాటు నరకయాతన అనుభవించాడు. వెంటనే స్థానిక సిబ్బంది సింగరేణి అధికారులకు సమాచారం అందించడంతో జెసిబి, క్రేన్ గ్యాస్ కట్టర్ సహాయంతో డ్రైవర్ అన్వర్ ను బయటికి తీశారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన డ్రైవర్ అన్వర్ ను స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ అన్వర్ కు ఎడమ కాలు తెగిపడిపోవడంతో పాటు శరీరంలో పది చోట్ల ఎముకలు విరిగినట్లు సమాచారం. అతని కాలు కూడా తొలగించినట్లు అధికారులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన అన్వర్ కాలు తొలగించడంతో అతని కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. డ్రైవర్ కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలి...

మొదటి పేజీ తరువాయి

ఆనంతరం ఆప్ ఇన్స్పెక్షన్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నుంచి మంజూరు అయిన వివిద రకాల గ్రాంట్లు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ రికార్డు పారదర్శకంగా నిర్వర్తించాలన్నారు. జనన, మరణాలు, క్యాష్బుక్, ఇన్సాల్ వంటి రికార్డులు పకడ్బందీగా మెంటేన్ చేయాలన్నారు. అదే విధంగా గ్రామంలోని నర్సరీ, పల్లెప్రకృతి వనం స్మశానవాటిక, డంపింగాయార్డు, టీకేపీల నిర్వాహణ సక్రమంగా చేయాలన్నారు. ప్రతీ వార్డులో పారిశుద్యం సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. ప్రజలకు తాగునీటి సరఫరా సక్రమంగా అయ్యేలా కృషి చేయాలన్నారు.ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. వీది దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరా సక్రమంగా వస్తుందా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా చెత్త ట్రాక్టర్ గ్రామంలో సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా అని అడిగారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా పంచాయతీలు పాటు పడాలన్నారు. ముఖ్యంగా 2024-25 ఏడాదికి సంబందించి ప్రజలు ఇంటి, నల్లా పన్నులు పంచాయతీకి




సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధిలో బాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. పన్నులు చెల్లించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందిచాలన్నారు. ఆనంతరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో డీపీవో స్వరూపారాణిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్, ఏపీవో క్రిష్ణ, మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాల్నె రేవతిగౌడ్, కారోబార్ మురళి, ఫీల్డు అసిస్టెంట్ పాకాల రాజేశ్వర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు వెల్లుట్ల నారాయణ**

**- కొనసాగుతున్న నిరవధిక సమ్మె**

**మరిపెడ,జనవరి03(ప్రజాజ్యోతి)**

సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు నారాయణ అన్నారు.తమ డిమాండ్ల ను పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ (ఏఐటీయుసి అనుబంధం) ఆధ్వర్యంలో హమాలీ




కార్మికులు మరిపెడ మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం మూడోవ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ పెంచిన హమాలీ రేట్ల జీఓను వెంటనే అమలు చేయాలని,410 జిఓ ప్రకారం హమాలి కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రతి హమాలి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు వెంటనే ఇవ్వాలని,దిగిపోయిన హమాలికి వెంటనే పించన్ ఇవ్వాలన్నారు.గోదాంలో పనిచేసే హమాలికి ఏదైనా దెబ్బ తగిలితే వెంటనే భీమా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు పి.వెంకన్న, కార్యదర్శి మల్లెపాక యాకన్న, ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, కోశాధికారి అంజి,సభ్యులు కార్తీక్, వెంకటేష్, వెంకన్న, బద్రు, హనుమంతు, వెంకన్న, వీరన్న,రమేష్,మధు,రమేష్, ఎల్. వెంకన్న,సైదులు,వెంకన్న పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ సిటీ, జనవరి 3(ప్రజాజ్యోతి):**

టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా క్యాలెండర్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ డా. సత్య శారదా దేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులందరూ నూతన సంవత్సరంలో కష్టపడి పనిచేసి వరంగల్ జిల్లాను అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడిపించాలని మరియు జిల్లాను, రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలని, జిల్లాలోని ఉద్యోగులందరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ జిల్లా ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహా అధ్యక్షులు హేమానాయక్ ,ఉపాధ్యక్షులు దుర్గారావు ,ఇంద్రసేనారెడ్డి, రాజు, రమాదేవి, సిటీ అధ్యక్షులు శంకేసి రాజేష్, కార్యదర్శి మధుచంద్ర, కోశాధికారి శ్రీనివాస్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాంబయ్య, సంయుక్త కార్యదర్శులు శ్రీ జ్యోతి, రజనీకాంత్, సునీత నాయర్, రజిత, రామకృష్ణ ,మేఘన, సందీప్, గణేష్,మెడికల్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు మాడిశెట్టి శ్రీనివాస్,నాగిరెడ్డి పంచాయతీ సెక్రటరీ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు యాకూబ్, సదానందం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న, రవికుమార్, సహకార ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు మనోహర్, సంగెం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు కిరణ్, సతీష్, వర్ధన్నపేట యూనిట్ అధ్యక్షులు దేవేందర్, ఉపాధ్యక్షులు సంతోష్, నర్సంపేట యూనిట్ అధ్యక్షులు సురేష్ రెడ్డి జిల్లా మరియు సిటీ బాధ్యులు కుమారస్వామి, కృష్ణవేణి,నాగేశ్వరరావు, కిషన్ నాయక్, ఎంఏ ఖయ్యూం, శుక్రుమియా, యూసఫ్ యాదగిరి,రమేష్, వెంకటేష్, ఇందిరా, స్నేహ, పావని, రేఖా రాణి,జోసఫ్,సతీష్ ,కవిత, నరేంద్రనాథ్, నవీన్,భాస్కర్ రాకేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా జైపాల్ సింగ్ ముండా జయంతి వేడుకలు

**వెంకటాపురం,జనవరి 03 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం విద్యావంతులు,మేధావి,ఆదివాసి హక్కులైన ఐదు,ఆరవ షెడ్యూల్ ప్రాంతాల రూపకర్త జైపాల్ సింగ్ ముండా 122వ జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు పూనెం. రామచంద్రరావు, పర్షిక.సతీష్,



చింత.సోమరాజు మాట్లాడారు.జైపాల్ సింగ్ ముండా లండన్ ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకొని ఆదివాసీల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేసిన మహనీయడని అన్నారు.ఝూర%ండ్ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని మొదటగా డిమాండ్ చేసిన ఆదివాసీ తొలితరం మేధావి అని తెలిపారు.ఉద్యమ నాయకులుగా పనిచేస్తూ ఆదివాసి హక్కుల కోసం రూపొందించబడ్డ జీవోలను భారత రాజ్యాంగంలో పొందుపరచడానికి కృషి చేసినటువంటి నాయకుడని,ఆయన జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం యావత్ ఆదివాసి సమాజం మొత్తం గర్వించదగ్గ విషయమని ఆయన సేవలను కొనియాడారు. తాటి. లక్ష్మణ్,రాంబాబు, సరస్వతి, మంజుల, కారం.శైలజ, బొగ్గుల. శిరీష, మద్ద.నరసింహారావు,కోరం. సందీప్, మడకం. గణేష్,తాటి. అశోక్ ,పండు,నాగేశ్వరరావు అర్జున్,రాజ్ కుమార్,సంపత్,చందు,నవీన్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ నైపుణ్య అభివృద్ధికి ఎల్టా కృషి అభినందనీయం

**- మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్**

**మరిపెడ,జనవరి03(ప్రజాజ్యోతి)**



మరిపెడ హైస్కూల్లో ఎల్టా మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బయగాని రామ్మోహన్ మరియు మరిపెడ మండల కన్వీనర్ మంగు ఆధ్వర్యంలో తెలంగాణ ఇంగ్లీషు ఒలంపియాడ్ మరియు ఎలెక్యూషన్ మండల స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు.ముందుగా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎల్టా ఇంగ్లీష్ ఒలంపియాడ్ ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. ఈ పోటీలలో స్ట్రీమ్ వన్ విభాగం నుండి ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలో గుండెపుడి హై స్కూల్ నుండి జి.మాలాశ్రీ ప్రథమ స్థానం,సిహెచ్. వైష్ణవి ద్వితీయ స్థానం పొందారు.ఎలక్యుషన్లో మరిపెడ హైస్కూల్ నుండి బి. సంజన ప్రథమ స్థానం, గుండెపుడి హై స్కూల్ నుండి లిఖిత ద్వితీయ స్థానం సాధించారు. స్ట్రీమ్ టు విభాగం ఇంగ్లీష్ ఒలింపియాడ్ పరీక్షలో మోడల్ స్కూల్ కు చెందిన జి.ఆకాష్ ప్రథమ స్థానం, సుస్మిత ద్వితీయ స్థానం పొందారు. అలాగే ఎలక్యూషన్ పోటీలో మోడల్ స్కూల్ కు చెందిన పూర్ణ శ్రీ ప్రథమ స్థానం, శశిధర్ ద్వితీయ స్థానం సాధించారు.సాయంకాలం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్ ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎల్టా ఎనలేని కృషి చేస్తుందని అన్నారు.విద్యార్థులు పోటీలలో పాల్గొనడమే విజయంగా భావించాలని ఆ విధంగా పాల్గొనడం ద్వారా తర్వాత అనుభవంతో మేధాశక్తి మెరుగుపడే అవకాశాలు ఉంటాయని చెప్పారు. విద్యార్థులకు ముఖ్య అతిథి చేతులమీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు దేవుల,నెహ్రూ, మా రెడ్డి,లింగ నాయక్,మల్లన్న,ప్రవీణ్, న్యాయ నిర్ణేతగా శ్రీశైలం,పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే

**- ఇంచార్జీ ప్రిన్సిపాల్ నాగూర్**

**గార్ల,జనవరి 03 (ప్రజా జ్యోతి)**

**భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే**

**స్త్రీ విద్య కై ఎంతో కృషి చేసిన మహోన్నత మహిళా ఉపాధ్యాయుని**

మహబూబాబాద్ జిల్లా గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఇంచార్జీ ప్రిన్సిపల్ టీ నాగూర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహారాష్ట్రలోని సతారా పట్టణం దగ్గర ఉన్న నామగాం గ్రామంలో 1831 జనవరి మూడవ తేదీన జన్మించారు. ఈమెకు 9 సంవత్సరాల వయస్సులోనే మహాత్మ జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది. భర్త ప్రోత్సాహంతో ఈమె విద్యను అభ్యసించి భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేసింది స్త్రీ విద్య వ్యాప్తికి సావిత్రిబాయి పూలే చేసిన కృషి అజరామరం ఎందరో అనాధ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిన గొప్ప మహిళ.భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాద్యాయురాలిగా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేసారన్నారు. పీడిత ప్రజలు,స్త్రీల విద్యా కోసం అహర్నిషలు పాటుపడిన మహోనన్నతురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రామ్మోహన్ రావు, డాక్టర్ డి చార్లీ, పున్నమి చందర్, ఏ.రాజేష్, డాక్టర్ జి సుందరయ్య, కే శ్రీనివాస్ మరియు ఆధ్యాపకేతరులు ఎండి అరుణ్ రషీద్ ,సిహెచ్ పద్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన

**వరంగల్ సిటీ, జనవరి 3(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరం శంభునిపేటకు చెందిన మాధవ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రాజగోపాల్ ఆకారపు ఆధ్వర్యంలో నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మరియు లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో శుక్రవారం సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. రాజ గోపాల్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు సడన్ కార్డియాక్ అరెస్టు వలన మృత్యువాత పడుతున్నారు. సిపిఆర్ కార్డియో పల్మనరీ రిసెసిటేషన్ చేయడం వల్ల గుండె పోటుకు గురైన వారిని బ్రతికించుకునే అవకాశం ఉందని సైంటిఫిక్ గా నిర్ధారించబడింది. ఈ సిపిఆర్ ఎవరికి చేయాలి, ఎలా చేయాలి అని విద్యార్థులకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. సుమారు 500 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనిలో సుమారు 100 మంది




విద్యార్థులు స్పెసిమన్ పై సిపిఆర్ చేసి అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ వారియర్స్ అధ్యక్షులు లయన్ శేర్ల అనిల్ కుమార్, కోశాధికారి లయన్ సిహెచ్ సత్యనారాయణ, లయన్ ఎండి యాకుబ్ పాష, లయన్ హరికిషన్ రెడ్డి మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**తొర్రూరు, జనవరి 3 ( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నుంచు సంతోష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఒక సంఘసంస్కర్త, ఉపాధ్యాయురాలు, రచయిత్రి అని తెలిపారు. ఆమె బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని కొనియాడారు. విద్య ద్వారానే స్త్రీ కి విముక్తి



జరుగుతుందని నమ్మిన ఆమె భర్తతో కలిసి 1848లో పూణె పట్టణంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారని అన్నారు. ఆమె ఈనాటి తరానికి ఆదర్శప్రాయురాలని కొనియాడారు. ఆమె మనస్ఫూర్తితో ఈనాటి యువతరం సమాజ శ్రేయస్సుకోసం కృషి చేయాలని కోరారు. సావిత్రిబాయిని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్ నర్మాటి గజానంద్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలీల్, నాయకులు తోట అశోక్, మనోహర్, భూతం భరత్, యనమల్ల శ్రీనివాస్, రావుల కిషన్ రెడ్డి, ఎనగందుల శ్రీనివాస్, వెలుగు మహేశ్వరి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## శంకేసి రాజేష్ కరుణశ్రీ లను సన్మానించిన శేర్ల అనిల్ కుమార్

**వరంగల్ సిటీ, జనవరి 3(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది, సామాజికవేత్త, లయన్ శేర్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శంకేసి రాజేష్ కరుణశ్రీ దంపతులను ఘనంగా సన్మానించారు. శుక్రవారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల టీఎన్జీవోస్ వరంగల్ సిటీ అధ్యక్షులుగా శంకేశి రాజేష్ ఎన్నికయ్యారు. మరియు కరుణశ్రీ ఇటీవల విజయవాడ కే ఎల్ యూనివర్సిటీ నుండి ఎం హిస్సింగ్ లెక్సికల్ అప్టిట్యూడ్ ఆఫ్ తెలంగాణ సెకండరీ రూరల్ గవర్నమెంట్ స్కూల్ స్టూడెంట్స్ పేరాగ్రాఫ్ రైటింగ్ త్రు సెలెక్ట్ రీజియన్ స్టోరీస్ అనే అంశంపై పీ హెచ్ పట్టా పొందారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ రాజేష్ భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవులు అలంకరించి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. కరుణశ్రీ ఇంగ్లీషులో పీహెచ్డీ పట్టా పొందడం అభినందనీయమన్నారు. దీని వెనుక చాలా కృషి, పట్టుదల ఉంటేనే సాధించగలిగిందని అభిప్రాయపడ్డారు. కరుణశ్రీ వాగ్దేవి కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తూనే వారి యొక్క ఇంగ్లీషు సేవలను, మరియు పరిజ్ఞానాన్ని చాలామంది పేద విద్యార్థులకు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభగల విద్యార్థులకు ఓరియంటేషన్ తరగతులు నిర్వహించి తమ యొక్క సేవలను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ వై ఎఫ్ బాధ్యులు కొట్టే వినయ్, రావుల సురేష్, రాగి శ్రీకాంత్, దువ్వ రాజ్ కుమార్, ఎలుగు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు సహాయం అందించిన స్వచ్ఛంద సంస్థ

**వెంకటాపురం, జనవరి 03 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో టేకులబోరు, మంగవాయి, ముక్కునురుపాలెం, రామచంద్రపురం, మొర్రవానిగూడెం, ఆలుబాక, బర్లగూడెం, ఎదిర గ్రామాలలో శుక్రవారం జి.యస్.యస్ చైల్డ్ కేర్ సెంటర్లలో 800 మంది నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు, దుప్పట్లు, కాస్మోటిక్స్, తినుబండారాలు, గిఫ్ట్ ప్యాకెట్స్ లను మొర్రవానిగూడెం ప్రధానోపాధ్యాయులు జజ్జరి. నాగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాలలో నిరుపేద విద్యార్థులకు సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ స్వచ్ఛంద సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, మురళీధర్ రెడ్డి, సతీష్, నాగేశ్వరరావు, జి.యస్.యస్ చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది ముర్రం. రాజేష్, ముర్రం. రజిని, పున్నాం. ఆంజనేయులు, కాల. ఉదయ్, కొర్స. జ్యోతి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## వాజేడు మండల తహసిల్దార్ గా శ్రీనివాస్

**వాజేడు, జనవరి 03, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండల తహసిల్దార్ గా శ్రీరాముల శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన వీరభద్ర ప్రసాద్ డిసెంబర్ నెల 31న పదవి విరమణ పొందడంతో కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ ను మండల తహసిల్దార్ గా ఉన్నతాధికారులు నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటి రాహుల్ చంద్ర వర్మ, ఆర్ఐ కుమారస్వామి, సిబ్బంది ఉన్నారు.

## వాజేడు ఎస్ఐగా రాజ్ కుమార్

**వాజేడు, జనవరి 03, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐగా భూపాలపల్లి జిల్లాలో ఎస్ఐ ట్రైనింగ్ విధులు నిర్వహిస్తున్న ఎన్.రాజ్ కుమార్ ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. వాజేడు పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ నుండి శుక్రవారం బాధ్యతలు తీసుకొని పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏజెన్సీలో శాంతిభద్రతలు కాపాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

**లింగాల గణపురం, జనవరి 3 (ప్రజాజ్యోతి)** కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ 109 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు, 32 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశామని రూ. ఒక కోటి తొమ్మిది లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు, అలాగే 32 మంది వైద్యం నిమిత్తం సీఎంఆర్ఎఫ్ కింద రూ. 11 లక్షలుగా పేదింటి పెళ్లిళ్లకు చేయితగా మొత్తం రూ. 1 కోటి 20 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నామని అన్నారు. ఒకప్పుడు సరైన సాగునీటి వసతులు లేక రైతులు వలస వెళ్తున్న ప్రాంతం ఈ మండలం అని, కానీ ఇప్పుడు పంటలు సమృద్ధిగా పండుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు గాను సంవత్సరంలోపు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను పూర్తిచేయనున్నట్లు వెల్లడించారు. అశ్వరావుపల్లి కుడి కాలువ పనులను జనవరి 8వ తేది లోగా పనులను పూర్తిచేసి, రెండవ (యాసంగి) పంటకు సంక్రాంతికి రైతుల కు సాగు భూములకు నీరు అందిస్తామని అన్నారు. లింగాల ఘనపురం చెరువును మత్తడి పోయించి, రెండో పంటకు నీరు అందే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు 25 లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా సర్వే జరుగుతోందని, స్థలం ఉన్న దరఖాస్తుదారులకు మొదటి ప్రాధాన్యత అని, పెళ్లి చేసుకున్న వారికి కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకెళ్తూ, ఇంకా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కొల్లూరి శివకుమార్, తహసీల్దార్ రవీందర్, లింగాల గణపురం మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి, ఆర్ఐ భగత్, సంబంధిత అధికారులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

